www.vishalabharati.com
epaper:vishalabharati.com
మంగళవారం, హైదరాబాద్
21 నవంబర్ 2023
విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..!

- అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు
- కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధికి పట్టం కట్టుదాం

4



## ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌జోరు

- ప్రచారంలో దూసుకుపోతున్న మధుయాష్కీగౌడ్
- బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు
- 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం

5



## ప్రతిపక్షాలవి మోసపు కలలు..

- మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్‌అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి
- సబితమ్మ వెంట దండులా కదిలిన జనం
- ఊరూరా ఉప్పొంగుతున్న ఉత్సాహం

5



## అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

**ఎల్బీనగర్‌బీఆర్ఎస్‌అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎల్బీనగర్‌బీఆర్ఎస్‌అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలోని నాగోల్ డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు.

5



## కార్మికుల సంక్షేమం కొరకు

# ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం

### కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లో బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్ రావ్ తో కలిసి బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మల్లంపేట్ లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అంతకుముందు మల్లంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రీశైలం గౌడ్, మురళీధర్ రావు నివాళులు అర్పించారు. మల్లంపేటలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మురళీధర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా జేబుదొంగలతో పోల్చారు. మాయల పకీరు ప్రాణం చిలుక చేతిలో ఉన్నట్లు, కేసిఆర్ ప్రాణం ఎం.ఐ.ఎం చేతిలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బిఆర్ఎస్, ఎంఐఎం లకు వేసినట్టేనని, బిజెపి అధికారంలోకి రాగానే మత రిజర్వేషన్లను ఎత్తివేస్తామని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలను బిజెపి ఒక్కటే భారతీయుల పార్టీ అని అన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే బీసీ నీ ముఖ్యమంత్రి చేస్తామని, ఎస్సీ వర్గీకరణ తో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించి, బీఆర్ఎస్ రౌడీ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని అన్నారు.

ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ ఒకటే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని, కార్మికులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో వారి సంక్షేమం కొరకు ప్రత్యేక కార్మిక బోర్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ కు మెట్రో ను విస్తరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, మల్లంపేట బిజెపి నేతలు శ్రీనివాస్ గౌడ్, అతిష్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్,బీజేపీ అభ్యర్థులపై అవినీతి మరక?

- బీఆర్ఎస్ పై బీజేపీ బురద?
- బీజేపీ కి బీఆర్ఎస్ చురక
- సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్న ఆడియో వీడియోలు

**కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గము లో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల అవినీతి చిత్త ఒక్కొక్కటి బయటికి వస్తోంది.ఒకరు డబ్బులు బెడ్ రూమ్లో అవినీతికి పాల్పడినట్లు ఒక పార్టీ నాయకుడు ఆరోపించడం, ఆ నాయకుడి పై తిరుగుబాటు చేసేందుకు ఓ ఆడియోను విడుదల చేయడంతో బిజెపి బీఆర్ఎస్ మధ్యల ఆరోపణలు ప్రతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే ఈ ఆడియో వీడియోలు స్థానిక ప్రజలకు చేరడంతో చర్చ కొనసాగుతోంది. రాబోయే కాలంలో మరిన్ని వీడియోలు ఆడియోలు బయటికి వస్తాయని చెప్పి ఆయా పార్టీల నేతలు సమావేశంలో

..మిగతా 2 లో



## కూకట్పల్లి లో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

**బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన కృష్ణవేణి,దీపక్,బిజెపి మహిళా నేతలు**

**కూకట్పల్లి, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోకు నియోజకవర్గ ప్రజలు ఆకర్షితులవుతున్నారు. పేదలు మహిళల అభివృద్ధికి మేనిఫెస్టో ఉపయోగపడుతుందని స్థానిక మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే నియోజకవర్గ మహిళా

2

## కాసాని చేరికతో కుత్బుల్లాపూర్‌లో తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్

2







# కాసాని చేరికతో కుత్బుల్లాపూర్ లో తిరుగులేని శక్తిగా బిఆర్ఎస్

- **యువ నాయకుడు, విద్యావంతుడు ఎమ్మెల్యే అభ్యర్థి కె. పి.వివేకానంద గెలుపు ఖాయం**
- **సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్**

**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్ పల్లిలోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాసాని జ్ఞానేశ్వర్ సన్మాన సభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీలో ఇటీవల చేరిన సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ హాజరవగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద , ఇతర ప్రజా ప్రతినిధులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని గజ మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీడీపీ పార్టీ తెలంగాణ అధ్యక్ష పదవికి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరడం బిఆర్ఎస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరిచిందన్నారు. వారి రాజకీయ అనుభవంతో రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి సంక్షేమం లో అగ్రపథాన నిలుపుతామన్నారు. సీనియర్ నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ చేరికతో తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమన్నారు.

అనంతరం బిఆర్ఎస్ పార్టీలో నూతనంగా చేరిన కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ గత తొమ్మిదిన్నరేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమం నేడు దేశానికే దిక్సూచిగా మారాయన్నారు. రాష్ట్రంలోనే అన్ని కులాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలతో రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలు ఆర్థికంగా బలోపేతమయ్యారన్నారు. అదేవిధంగా కుత్బుల్లాపూర్ లో అందరికీ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పరితపించే నాయకుడు, విద్యావంతుడు,యువకుడు కేపీ. వివేకానంద ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమని, భారీ మెజార్టీ సాధించే వైపుగా నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. అంతకముందు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ సన్మాన కార్యక్రమానికి చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయం నుంచి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు దాదాపు 200 మంది భారీ బైక్ ర్యాలీ నిర్వహించి బయలుదేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, యువజన నాయకులు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ముదిరాజ్ కులబాందవులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కూకట్పల్లి లో కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా చేరికలు

**బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్లో చేరిన కృష్ణవేణి,దీపక్,బిజెపి మహిళా నేతలు**



**కూకట్పల్లి, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోకు నియోజకవర్గ ప్రజలు ఆకర్షితులవుతున్నారు. పేదలు మహిళల అభివృద్ధికి మేనిఫెస్టో ఉపయోగపడుతుందని స్థానిక మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. అందులో భాగంగానే నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి యూత్ నాయకుడు దీపక్, బోయినపల్లి డివిజన్ మహిళా నేతలు, సుమారు 200 మంది మహిళలు బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీ కలలను నిజం చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పార్టీలో చేరి నాయకులు వివరించారు. టిఆర్ఎస్ పార్టీలో గత 9ఏళ్ళు పనిచేసిన తమకు గుర్తింపు లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలు కాంగ్రెస్ మేనిఫెస్టోతో తమకు న్యాయం జరుగుతుందని మహిళలు ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికలవేళ మహిళలు కాంగ్రెస్ లోకి రావడం శుభ పరిణామం అని బండి రమేష్ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు ,నేతలు తదితరులు పాల్గొన్నారు.




# రోడ్ల పైకి మాధవరం కుటుంబం

- **ఎన్నికల ప్రచారమే కారణం**
- **అభివృద్ధిని చూసిన ఓట్లు వేయాలి ఎంఎల్ఏ కృష్ణారావు**

**కూకట్ పల్లి ,విశాలభారతి:** కూకట్పల్లిలో చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓట్లు వేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు ఓట్లకు సూచించారు. ఫతేనగర్ లోని పండాల సతీష్ గౌడ్ తో కలిసి ప్రజా ఆశీర్వాద ర్యాలీలో పాల్గొన్నారు ..ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పదేళ్ల కాలంలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు.ఈ సందర్భంగా పాదయాత్రలో మహిళలు అడుగడుగునా మంగళ హారతులతో నిరాజనాలు పలికారు... ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఒకప్పుడు ఫతేనగర్ లో ఏర్పాటు ప్రజా ఆశీర్వాద ర్యాలీలోఎంఎల్ఏ మాధవరం కృష్ణరావు పాల్గొన్నారు.గత కాంగ్రెస్ పాలన లో ఫతేనగర్ లో మంచినీళ్లులేవు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంటూ, వర్షం వస్తే రోడ్లు జలం, బురదమయం అయ్యేవని.. కానీ బీఆర్ఎస్ హయాంలో పరిస్థితి పూర్తిగా మారిందని ఎంఎల్ఏ మాధవరం కృష్ణా రావు స్పష్టం చేశారు.400 కోట్ల రూపాయలతో ఎస్టిపి ప్లాంట్ నిర్మాణం, గల్లీ గల్లీకి సిసి రోడ్లు, 24 గంటలు విద్యుత్ అందించిన ఘనత కెసిఆర్ కే దక్కకిందని వివరించారు.మరో వైపు అత్యధికంగా కార్మికులు నివసించే ఫతేనగర్ పూర్తిస్థాయిలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు. 60 ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రాష్ట్రము కేవలం 10 ఏళ్లలో సీఎంకేసీఆర్, మంత్రి కేటీఆర్ సహారంతో ఎలా అభివృద్ధి చేసారో కళ్ళ ముందు కనిపిస్తుందన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ పలుకుతున్న ప్రగల్బాలు ప్రజలు నమ్మవద్దని గతంలో, విద్యుత్ కోతలతో పరిశ్రమలు, రైతులు అల్లాడిపోయారని మండిపడ్డారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక అక్కడ జరుగుతున్న దుస్థితిని గమనించాలని కోరారు.

తెలంగాణ రాష్ట్రంలో ఆ పరిస్థితి తెచ్చుకోవద్దని పిలుపునిచ్చారు.. అభివృద్ధికి ఓటు వేసి రాబోయే ఎన్నికల్లో తనను అఖండ మెజారిటీతో గెలిపించాలని, మూడో సారి కేసీఆర్ సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

సీఎం కేసీఆర్ అమలు చేసిన పథకాలు,కృష్ణారావు చేసిన అభివృద్ధి పనులకు ఓటర్లు పట్టం కడతారని మాధవరావు కృష్ణారావు సతీమణి లక్ష్మి బాయ్ ధీమా వ్యక్తం చేశారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయినపల్లి డివిజన్లో స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయం, గంగపుత్ర కాలనీ మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రజలను ఓట్ల అభ్యర్థించారు. కెసిఆర్ ప్రభుత్వం ఇటు ఎమ్మెల్యేగా కృష్ణారావు చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. కూతురు శ్రీలత కోడలు అమూల్య, కూకట్పల్లి మహిళా ప్రెసిడెంట్ అనిత, మాజీ కౌన్సిలర్ కర్రె లావణ్య జంగయ్య లలిత అనురాధ శశికళ స్వరూప ఉదయ్ రాణి సరోజ ఉమా రాజేశ్వరి శాలిని సంతోషి ఈశ్వరమ్మ,ఉమా రోజా దేవి కొండమ్మ కమల పద్మ, జనరల్ సెక్రటరీ హరినాథ్, మల్లేష్, బుర్రి యాదగిరి,మట్టి శ్రీనివాస్,రాజు గౌడ్ బాలరాజ్, ఖదీర్, కృష్ణారెడ్డి జహంగీర్ భాయ్, కూకట్పల్లి కార్మిక విభాగ కార్యదర్శి సిహెచ్ పోచయ్య కురుమ ,ఐలేష్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ రాజ్యంలో రౌడీయిజం

- **కోట నీలిమ**
- **ఎన్నికల్లో గెలవాలి అంటే అభివృద్ధి కావాలి.**
- **ఆరోపణలు కాదు**
- **ప్రజలకు సేవకోసం కాంగ్రెస్ కు అవకాశం ఇవ్వండి**

**సనత్ నగర్, విశాలభారతి:**
సనత్ నగర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ పాలనలో రౌడీయిజం కొనసాగుతోందని,కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమ ఆరోపించారు. తనపై ఆరోపణలు చేస్తున్న స్థానిక మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ను టార్గెట్ చేసి మాటల తూటాలు విసిరారు. తనను నాన్ లోకల్ అని చెప్పడం సమంజసం కాదని గత 50 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీతోనే ఉన్నట్లు ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సనత్ నగర్ లోని 7 దేవాలయంలోప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వచనాలు తీసుకున్న అనంతరం, కొద్దిమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేయడం శుభ పరిణామం అన్నారు.ఎన్నికల్లో గెలవాలంటే అభివృద్ధి చేయాలి కానీ ఇలాంటి అసత్య ఆరోపణలు కాదని అన్నారు. ఇలాంటి రూమర్స్ అన్నిటికి అడ్డుకట్ట వేయాలంటే తెలంగాణలో కాంగ్రెస్ రావాలని ఆమె పేర్కొన్నారు. . 30వ తేదిన జనగనున్న ఎన్నకల్లో తప్పకుండా విజయం సాధిస్తామని. .. తనకు ఒక్క అవకాశం ఇస్తే అవినీతి రహిత పాలన అందిస్తూ.. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూసుకుంటానని హామీ ఇచ్చారు. గత తొమ్మిది సంవత్సరాల అహంకారపూరిత పాలనకు ముగింపు పలకాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు . కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# కార్మికుల సంక్షేమం కొరకు ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేస్తాం

**కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, విశాలభారతి:** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని మల్లంపేట్ లో బీజేపీ సీనియర్ నాయకుడు మురళీధర్ రావ్ తో కలిసి బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ ఎన్నికల ప్రచారం చేపట్టారు. మల్లంపేట్ లో బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ కి మద్దతుగా పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. అంతకుముందు మల్లంపేటలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రీశైలం గౌడ్, మురళీధర్ రావు నివాళులు అర్పించారు. మల్లంపేటలో జరిగిన స్ట్రీట్ కార్నర్ సమావేశంలో మురళీధర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకులంతా జేబుదొంగలతో పోల్చారు. మాయల పకీరు ప్రాణం చిలుక చేతిలో ఉన్నట్లు, కేసీఆర్ ప్రాణం ఎం.ఐ.ఎం చేతిలో ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే బిఆర్ఎస్, ఎంఐఎం లకు వేసినట్టేనని, బిజెపి అధికారంలోకి రాగానే మత రిజర్వేషన్లను ఎత్తివేస్తామని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎంలు కుటుంబ పార్టీలను బిజెపి ఒక్కటే భారతీయుల పార్టీ అని అన్నారు. బిజెపి అధికారంలోకి రాగానే బీసీ నీ ముఖ్యమంత్రి చేస్తామని, ఎస్సీ వర్గీకరణతో పాటు, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి శ్రీశైలం గౌడ్ ని భారీ మెజారిటీతో గెలిపించి, బీఆర్ఎస్ రౌడీ ఎమ్మెల్యేకు బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. బీజేపీ పార్టీ ఒకటే అన్ని వర్గాల ప్రజలను ఆదుకుంటుందని, కార్మికులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో వారి సంక్షేమం కొరకు ప్రత్యేక కార్మిక బోర్డును ఏర్పాటు చేస్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ కు మెట్రో ను విస్తరణ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటేసి, తనను ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు డాక్టర్ మల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విగ్నేశ్వర్, మల్లంపేట బిజెపి నేతలు శ్రీనివాస్ గౌడ్, అతిష్ బాబు పాల్గొన్నారు.



# మెకానిక్ సోదరులు నాన్ టెక్నికల్ ఇంజనీర్స్ గా గుర్తిస్తాం

**బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి హామీ**



**అల్వాల్,విశాలభారతి:** అల్వాల్ డివిజన్ పరిధిలో శుభాశ్రీ గార్డెన్ వద్ద ఏర్పాటు చేసిన అల్వాల్ మల్కాజగిరి(హైదరాబాద్ మేడ్చల్ రంగారెడ్డి) ద్విచక్ర వాహన & ఆటో మొబైల్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరై ఏళ్లుగా మెకానిక్ & కార్మిక యూనియన్లుతో అవినాభావ సంబంధాన్ని కలిగిఉన్నాని,మీ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని వివరణ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఅర్ మూడోసారి సీఎం కావాలి మన భవిష్యత్ కి బంగారు బాటలు వేద్దాం అని తెలిపారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చి నీళ్ళు, కరెంట్, ఇచ్చారని, మన రాష్ట్ర అభివృద్ధి చెందిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. మెకానిక్ కార్మికుల సమస్యలను అడిగిన తెలుసుకొని పరిష్కారం చేస్తా అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల. తేజేశ్వర్ రావు, కార్పొరేటర్లు శ్రీమతి విజయ శాంతి, అనిల్ కిషోర్, శ్రీధర్ గౌడ్, పరమేష్, హెచ్ఎంఆర్ మెకానిక్స్ అధ్యాక్షుడు అశోక్, శ్రీనివాస్, మాధవ్ రెడ్డి, శ్రీశైలం,పాషా తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్,బీజేపీ అభ్యర్థులపై అవినీతి మరక?

- బీఆర్ఎస్ పై బీజేపీ బురద?
- బీజేపీ కి బీఆర్ఎస్ చురక
- సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్న ఆడియో వీడియోలు





**కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గము లో ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థుల అవినీతి చిత్త ఒక్కొక్కటి బయటికి వస్తోంది.ఒకరు డబ్బులు బెడ్ రూమ్లో అవినీతికి పాల్పడినట్లు ఒక పార్టీ నాయకుడు ఆరోపించడం, ఆ నాయకుడి పై తిరుగుబాటు చేసేందుకు ఓ ఆడియోను విడుదల చేయడంతో బిజెపి బీఆర్ఎస్ మధ్యల ఆరోపణలు ప్రతి ఆరోపణలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికే ఈ ఆడియో వీడియోలు స్థానిక ప్రజలకు చేరడంతో చర్చ కొనసాగుతోంది. రాబోయే కాలంలో మరిన్ని వీడియోలు ఆడియోలు బయటికి వస్తాయని చెప్పి ఆయా పార్టీల నేతలు సమావేశంలో వెల్లడించారు. ఈ రెండు పార్టీలకు సంబంధించిన అభ్యర్థులకు ఇవే పెద్ద తలనొప్పిగా మారినాయి. మరికొన్ని రోజుల్లో పోలింగ్ జరగనుంది ఈ నేపథ్యంలో ఓ పార్టీ వీడియోలు మరొక పార్టీ ఆడియోలు విడుదల చేస్తూ ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ ఎన్నికల ప్రచారంలో సాగుతున్నారు.ఇంత అవినీతి జరిగినా కూడా ప్రజల ముందు వారు తమ తల ఎత్తుకొని ఓట్లు అడుగుతూ ప్రచారం చేయడానికి స్థానిక ఓటర్లు జీర్ణించుకోవడం లేదు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఎన్నికల బరిలో నిలిచిన ఈ నేతలకు ఓటు హక్కుతో చెక్ పెడతామని ప్రజలు అంటున్నారు.

**ఒకరిది వీడియో... మరొకరిది ఆడియో**

ఎన్నికల బరిలో నిలిచిన ఇరువురు నేతలు వీడియోలు ఆడియోలను బయటపెడుతూ.. నియోజకవర్గంలో ఉన్న ప్రజలకు ఏం చెప్పదలుచుకున్నారు? ఎన్నికల బరిలో నిలిచిన నేతల నిజ స్వభావం ఇదే అని ప్రజలు సిగ్గుపడుతున్నారు. అవినీతి ఆరోపణలతో ప్రజల్లోకి వెళ్లడాన్ని తప్పుపడుతున్నారు. కోట్ల రూపాయలు చేతులు మార్చుకొని ప్రజలను మోసం చేసి అసలైన లబ్ధిదారులకు అన్యాయం చేసి మరొకరికి న్యాయం చేసేందుకు ప్రయత్నం చేసి విఫలమైనట్లు ఆడియోలు వీడియోలు వింటే అర్థమవుతుంది. కంటోన్మెంట్ నియోజకవర్గము బిజెపి అభ్యర్థిగా చివరి క్షణం లో బి ఫామ్ అందుకొని బరిలో నిలిచిన శ్రీ గణేష్ మొదట విడుదల చేసిన వీడియోతో అధికార పార్టీ అభ్యర్థి లాస్య నందిత చిక్కుల్లో పడింది. ఇంత ఆరోపణలు చేసినప్పటికీ అభ్యర్థి లాస్య నందిత ఇప్పటికి నోరు మెదపడం లేదు. 'మౌనమే అర్ధంగికారం' అన్నట్లు ముందుకు సాగుతుంది తప్ప, ఆరోపణలు ఖండించిన పాపను పోలే. అవినీతి అనే పాపం తన చేతికి అతుక్కున్నట్లు వ్యవహరిస్తుంది. ఎన్నికల భరిలో నిలిచిన బిజెపి అభ్యర్థి శ్రీగణేష్ కూడా అవినీతి ఆరోపణలు వెలుగు చూశాయి. ఓ వ్యక్తి డబ్బులు తీసుకుని సాయంత్రం ఇస్తా అని చెప్పి 8 నెలలుగా ఆయనను ముప్పుతిప్పలు పెట్టి మూడు చెర్ల నీళ్లను తాగిస్తూ.. తన రూటే సపరేట్ అని స్పష్టంగా నిరూపించుకున్నారు. ఫోన్లో వివరణ ఇవ్వరు,ఇంటికి వెళ్లినా కనబడరు. పైగా తాను తీసుకున్న అమౌంట్ని ఇవ్వడానికి మాత్రం వెనుకంజ వేశారు, ఇలా సదరు వ్యక్తిని మోసం చేస్తూ ఎనిమిది నెలలుకాలం గడిపారు.చివరిగా ఎన్నికల సమయంలో మరొకసారి ఫోన్ ద్వారా సంప్రదించగా ఫోన్ చేసి తనను చంపొద్దు అని, నేరుగా వచ్చి చంపాలని బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి శ్రీ గణేష్. నన్ను చంపేందుకు కత్తులు పెట్టుకొని మీరు తిరుగుతున్నారని ఆ వ్యక్తిపై తిరుగుబాటు చేసేందుకు ప్రయత్నం చేసి విఫలమయ్యారు. తాను మరొక వ్యక్తి వద్ద మిత్తికి డబ్బులు తీసుకువచ్చా..ఆ మిత్తి నేను కట్టాల్సి వస్తుంది అని చెప్పి ఆవేదన వ్యక్తం చేశారు. బంగారంను అమ్మి అప్పును కట్టాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదంతా విన్న శ్రీ గణేష్ నోటి నుండి సమాధానం మాత్రము రాలేదు ఎప్పుడు డబ్బులు చెల్లిస్తారో అన్న వివరణ అస్సలే లేదు. ఇలాంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటే ప్రజలు నిలువునా దోపిడి గురి కావడం ఖాయమని స్థానికులు వాపోతున్నారు.అధికార దాహం కోసం, రంగులు మార్చే ఊసరవెల్లిలా వ్యవహరిస్తూ పార్టీలు మారుస్తున్న ఆయన తీరును చూసి ప్రజలు సిగ్గుపడుతున్నారు.ఏ పార్టీలో ఉంటాడు? ఏ క్షణంలో పార్టీ మారుతాడు? కండువా మారుస్తాడు అన్న అయోమయంతో ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. ఇలా పార్టీలు మారే నేతకు పట్టం కడితే ప్రజల భవిష్యత్తు, ఇటు నియోజకవర్గ అభివృద్ధి గాలిలో దీపంగా మారనుందని ప్రజలు భావిస్తున్నారు. ఇటువంటి నేతలను మేము ఎన్నుకోవాల్సివస్తుందా అని ఓటర్లు అయోమయంలో ఉన్నారు. తాను తీసుకున్న అప్పును చెల్లించక ముప్పు తిప్పలు పెడుతున్న ఆయన తీరును చూసి అసహ్యం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే అయితే ప్రజలను హుస్సేన్ సాగర్ లో ముంచేస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు?బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఇలా అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటూ ఆమరకలను ఇతరులపైకి నెట్టేలాగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. లాస్య నందితుడు పాటు స్థానిక నేతల ఆస్తి ఉన్నట్లు బాధితులు ఆరోపించారు.

**తెరమీదికి ఎంఎన్,టిఎన్**

అధికార పార్టీ అభ్యర్థి లాస్య నందితకు ఎంఎన్ శ్రీనివాస్, టిఎన్ శ్రీనివాసులు వత్తాసు పలికారు. తండ్రిని కూలిపోయిన లాస్య నందిత పై ఇలాంటి వీడియోలు చేయడం తగదని తీవ్రంగా ఖండించారు.ఎన్నికల సందర్భంలో ఇలాంటి వీడియోలు సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేసి శునకానందం పొందేందుకే అని ఎద్దేవ చేశారు. ఆ వీడియో ఫేక్ వీడియో అని ఎం ఎం శ్రీనివాస్ చెప్పగా, సదరు వ్యక్తి కి సంబంధించి ఆడియో వీడియోలు తమ వద్ద ఉన్నాయని టీఎన్ శ్రీనివాస్ హెచ్చరించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న అభ్యర్థి లాస్య మాత్రం స్పందించడం లేదు.

**బీజేపీ అభ్యర్థి వెనక అపరిచితుడు ఆర్కే అంటూ బీఆర్ఎస్**

బిజెపి అభ్యర్థి ఇటువంటి ఆరోపణలు చేయడానికి కారణం అపరిచితుడి హస్తం ఉందని బీఆర్ఎస్ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థికి ఇటువంటి చీప్ ట్రిక్స్ ప్లై చేయండం తెలియదని మాజీ విపి ఒకరు వివరించారు. గత కొద్ది రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఆయన పార్టీ మారిన వెంటనే ఇలా వీడియోలను సోషల్ మీడియా ద్వారా బయట పెట్టడం ఆ ఒక్క వ్యక్తికే సాధ్యమని సందర్భంగా వివరించారు.కేవలం అధికార దాహం కోసమే ఇటువంటి చిల్లర వేషాలు వేయడాన్ని ఆయన తప్పుపట్టారు. ఇలా ఆరోపణలు ఎదుర్కొంటున్న నాయకులు ఎన్నికల బరిలో నిలవడమే కాదు ప్రజలను మోసం చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఎటువంటి ఆరోపణలు లేని, ప్రజాసేవకు కట్టుబడి ఉన్న నాయకులను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే అభ్యర్థిని గెలిపించుకుంటామని నియోజకవర్గ ఓటర్లు ధీమాగా ఎదురు చూస్తున్నారు.







# అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి..!

- అవతల పార్టీల మాటలు విని ఆగం కావద్దు
- కారు గుర్తుకే ఓటేద్దాం అభివృద్ధికి పట్టం కట్టుదాం
- మంగళ హారతుల పట్టి స్వాగతం పలికిన మహిళలు
- హైదర్ నగర్ లో గాంధీ ప్రచారంలో దండులా బిఆర్ఎస్ శ్రేణులు



**శేరిలింగంపల్లి, విశాలభారతి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అరెకాపూడి గాంధీని భారీ మెజారిటీతో గెలిపించి ముఖ్యమంత్రి కేసీఆర్ కి కానుకగా ఇస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,అభిమానులు, కార్యకర్తలు,ముక్తకంఠంతో మద్దతు తెలుపారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మళ్ళీ బీఆర్ఎస్ పార్టీదే హ్యాట్రిక్ విజయం ఖాయమని, శేరిలింగంపల్లి నియోజకవర్గం లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తామన్నారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామంలోని శ్రీ దుర్గా మైసమ్మ దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అలాగే హైదర్ నగర్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం హైదర్ నగర్,రామ్ నరేష్ నగర్, నందమూరి నగర్,జయభారత్ నగర్,నిజాంపేట్ రోడ్డు,సెవెన్ హిల్స్,అల్లపూర్ సొసైటీలలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, అభిమానులు,నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆరేకాపూడి గాంధీ ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేపట్టారు .ఈ సందర్భంగా ప్రభుత్వ విప్,అభ్యర్థి గాంధీ మాట్లాడుతూ సీఎం కేసీఆర్,కేటీఆర్,సహకారంతో అభివృద్ధి,సంక్షేమం అనే నినాదంతో రూ.9 వేల కోట్ల నిధులతో శేరిలింగంపల్లి నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేశామన్నారు. రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నమని, సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నామన్నారు. ప్రజలనుంచి స్వచ్ఛందంగా వస్తున్న స్పందనను చూసి అత్యధిక భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని,ఈ విజయాన్ని కేసీఆర్ కు కానుకగా ఇస్తామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు.

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తోడ్పడే విధంగా సీఎం కెసిఆర్ మ్యానిఫెస్టోను రూపొందించడం జరిగిందన్నారు.సబ్బండ వర్గాల ప్రజలకు ఉపయోగంగాఉందని, రాబోయే ఎన్నికల్లో విజయం తధ్యమని సుస్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ వ్యాప్తంగా హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని, ప్రతిపక్షాల ఊహ కందని విధంగా మెజారిటీ స్థానాలను బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. కేసీఆర్ పేదలు, రైతులు, మహిళల పక్షపాతి అని,ఈ మ్యానిఫెస్టో ప్రజలకు మరింతగా చేరువయ్యేలా ఉందని,సంక్షేమం,అభివృద్ధి సమాన ప్రాధాన్యత ఇవ్వడం జరిగినదన్నారు.కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,రూ. 400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమన్నారు.ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు,అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల రూ.3 వేలు జీవన భృతిని అందించడం గొప్ప విషయమన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం,అభివృద్ధికి ఏం చేయబోతున్నామని పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా,తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం,ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియచేసారు.దళిత బంధు, రైతు బంధు కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం,మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగ పడతాయని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు. హైదరాబాద్ ను విశ్వనగరంగా తీర్చిదిద్దే క్రమంలో భాగంగా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు పెంపొందించుటకు మౌలిక వసతుల కల్పనకై కెసిఆర్ గొప్ప ఆలోచనల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఐటీ రంగంలో అతి పెద్ద భవనాలు, అత్యధిక ప్రజానీకం నివాసిస్తున్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యలు తీవ్రమైన పరిస్థితుల్లో సీఎం కేసిఆర్ దూరదృష్టితో మంత్రి కేటీఆర్ ప్రణాళికలతో శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల ట్రాఫిక్ సమస్యల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ ద్వారా సాఫీగా ప్రయాణాలు సాగె విధంగా ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో ఎస్ఆర్డిపి ప్రాజెక్ట్ లో భాగంగా తొలి ఫలితం అయిన అయ్యప్ప సొసైటీ అండర్ పాస్ ప్రారంభించడం జరిగినదని తెలిపారు.ఎస్ఆర్డిపి లో భాగంగా 10 పనులకు గాను 9 పనులు పూర్తి అయ్యాయని, మరొకటి పురోగతిలో ఉందని వెల్లడించారు.ప్రత్యమ్నాయ రోడ్లు,ఫ్లై ఓవర్లు,అండర్ బ్రిడ్జిలు కొత్త ప్రతిపాదనలతో బ్రహ్మాండంగా కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోకూడా అధికారులు చక్కటి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ ఎప్పటికప్పుడు సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేసుకొని,ఎక్కడ పనులు ఆపకుండా ఎన్నో స్థల సేకరణ చేయాల్సి ఉన్నప్పటికీ కూడా ప్రజల సహకారం తీసుకోని అధికారులను సమన్వయ పర్చుకుంటూ ఇన్ని రోడ్లు అభివృద్ధి చేశామన్నారు.అంటే బహుశా 50 యేండ్ల చరిత్రలో ఇది మొట్టమొదటి సరిగా గొప్ప చరిత్ర అని చెప్పుకోవడానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి,మాకు చాలా గౌరవంగా ఉందని చెప్పడానికి ఎంతో సంతోషంగా ఉందన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు, శ్రేయభిలాషులు,అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి ఉషిగారి బాబు రాజీనామా

- 20 సంవత్సరాలుగా పార్టీ బలోపేతానికి కృషిచేశా
- పార్టీలో ప్రాధాన్యత లేకపోవడంతో రాజీనామా
- త్వరలో కాంగ్రెస్ చేరిక

**మేడ్చల్ ,విశాలభారతి:** బిఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల ఉద్యమకారుడు గత 20 సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీకి ఎల్లవేళలా పార్టీ బలోపేతం కోసం పనిచేసిన పార్టీలో తగిన గుర్తింపు ఇవ్వలేదని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమకారుడు నూతనకల్ ఉషీగారి బాబు అలియాస్ టిఆర్ఎస్ బాబు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నానని విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మార్కెట్ కమిటీ సునీత లక్ష్మి చైర్మన్ సమయంలో మార్కెట్ కమిటీ లో డైరెక్టర్ పదవి ఇస్తానని మోసం చేశారని మరియు రవీందర్ యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అయిన టైంలో కూడా డైరెక్టర్ ఇస్తానని ఇవ్వలేదని మరియు మండల కమిటీ అప్పుడు వర్కింగ్ ప్రెసిడెంట్ గా అడగగా ఇప్పటికీ వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ్చల్ మండల కమిటీ పోస్టు పెండింగ్లో ఉంది మరి ఉద్యమకారుడిగా నాకు పార్టీలో గుర్తింపు లేనందున సుధీర్ రెడ్డి మీకు తగిన భరోసా ఇస్తాను నన్ను నమ్మి కాంగ్రెస్ పార్టీలో జాయిన్ కావాలని పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరాబోతున్నానని తెలిపారు.



# ఎన్నికల ప్రచారంలో గాయపడ్డా కార్యకర్త

- పరామర్శించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి
- బిజెపి పార్టీకి బలం బలగం కార్యకర్తలే అండగా ఉంటా

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గంలోని శామీర్ పేట్ లో ఎన్నికల ప్రచారం సందర్భంగా మేడ్చల్ మండలం ఎల్లంపేట్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త నాగేష్ ముదిరాజ్ గాయపడిన విషయాన్ని తెలుసుకుని ఎన్నికల షెడ్యూల్ లో బిజీగా ఉన్న కూడా స్వయంగా ఎల్లంపేట్ లోని నాగులు ముదిరాజ్ నివాసానికి వచ్చి పరామర్శించిన మేడ్చల్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీకి కార్యకర్తలు నాయకులు బలం బలగం అన్నారు. కార్యకర్తలకు గాని నాయకులకు ఇలాంటి ఆపద వచ్చిన ముందుంటాని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గౌరారం జగన్ గౌడ్, మేడ్చల్ జిల్లా బిజెపి కార్యదర్శి హైమా రెడ్డి, మేడ్చల్ మండల బీజేవైఎం అధ్యక్షులు శ్రీనివాస్ ముదిరాజ్ , మేడ్చల్ మండల బిజెపి కార్యదర్శి మహేష్, మేడ్చల్ జిల్లా బీజేవైఎం కార్యదర్శి రాఘవరెడ్డి, ఎల్లంపేట్ బిజెపి నాయకులు మారుతి, గణేష్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిపక్షాలవి మోసపు కలలు..

- మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి
- సబితమ్మ వెంట దండులా కదిలిన జనం
- ఊరూరా ఉప్పొంగుతున్న ఉత్సాహం

**మహేశ్వరం, విశాల భారతి:** ప్రతి పక్షపార్టీలు ఎన్నికల్లో మోసపు మాటలు చెప్పి ఎలా గెలవాలని చూస్తే.. బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర ప్రగతి కలలు కంటోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి, మహేశ్వరం బీఆర్ఎస్‌అభ్యర్థి సబితా ఇంద్రారెడ్డి ఎద్దేవా చేశారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో భాంగా ఆమె నియోజకవర్గంలోని కందుకూరు మండలం సరస్వతీ గూడ, అగర్మియా గూడ, లేమూర్, తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సబితమ్మకు ప్రతి గ్రామంలో మహిళలు ఆత్మీయంగా ఆహ్వానం పలుకుతూ, గెలుపు భరోసానిస్తూ.. మద్దతు తెలుపుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. గులాబీ సైనికుల కవాతుతో కందుకూరు మండలం గులాబీ రంగు పులుముకున్నట్లైంది. ఈ సందర్భంగా సబితమ్మ మాట్లాడుతూ.. పల్లె పల్లెకు కేసీఆర్ ధీమా, ప్రతి పేదోడికి కేసీఆర్ భీమా అన్నారు. 'కేసీఆర్ అంటేనే సంక్షేమం.. బీఆర్ఎస్ అంటేనే సమన్వయం' అని సబిత ఇంద్రారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. పుట్టిన బిడ్డ తల్లి చేతిలో ఉంటే ఎంత భద్రంగా ఉంటదో, తెచ్చుకున్న తెలంగాణ కేసీఆర్ చేతుల్లోనే భద్రంగా ఉంటది అని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. కారు గుర్తుకు ఓటేద్దాం.. బంగారు భవిష్యత్‌కు బాటలు వేద్దాం అని సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.





# అభివృద్ధి కావాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలి

**ఎల్బీనగర్‌బీఆర్ఎస్‌అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎల్బీనగర్‌బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి నియోజకవర్గంలోని నాగోల్‌డివిజన్‌లో ప్రచారం నిర్వహించారు. డివిజన్‌లోని సాయినగర్ గుడిసెలు, గల్లీ గల్లీ తిరుగుతూ.. పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు సుధీర్ రెడ్డికి ఘనస్వాగతం పలికారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌పార్టీని గెలిపించుకుంటామని సుధీర్ రెడ్డికి హామీ ఇచ్చారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేశానని తెలిపారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని దశలవారీగా పరిష్కారం చేస్తామని తెలిపారు. మరింత అభివృద్ధి కావాలంటే వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి నియోజకవర్గ అభివృద్ధికి మీ సహాయ, సహకారాలు అందించాలని కోరారు.

# ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌జోరు

- ప్రచారంలో దూసుకుపోతున్న మధుయాష్కీగౌడ్
- బీఆర్ఎస్‌నుంచి కాంగ్రెస్ లో భారీగా చేరికలు
- 'హస్తం' కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం



**ఎల్బీనగర్ , విశాల భారతి:** ఎల్బీనగర్‌లో కాంగ్రెస్‌పార్టీ ఒక్కసారిగా పుంజుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి మధుయాష్కీగౌడ్‌ప్రచారంలో దూసుకుపోతున్నారు. కాలనీల్లో కాంగ్రెస్ పార్టీ విధానాలకు ఆకర్షితులైతున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పీసీసీ ఎలక్షన్‌క్యాంపెయిన్‌కమిటీ చైర్మన్‌మధుయాష్కీగౌడ్‌ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నారు. సోమవారం లింగోజిగూడ డివిజన్ సౌభాగ్యపురం లో మాజీ కౌన్సిలర్ మల్లారపు శాలిని కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ ఆమెకు 'హస్తం' కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గంలో తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి పార్టీ మారిన 12 మంది ముఠాకి నాయకుడైన సుధీర్ రెడ్డిని ఓడించాలనే లక్ష్యంతో మల్కాజిగిరి ఎంపీ రేవంత్ రెడ్డి , కాంగ్రెస్ హైకమాండ్‌నిర్ణయం తీసుకుని తనను నియోజకవర్గ అభ్యర్థిగా పంపిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాపై పెట్టిన బాధ్యత నెరవేర్చడంతోపాటు, ఎల్బీనగర్ మట్టిపై పుట్టిన నాకు , మాతృభూమికి సేవ చేసే అవకాశం వరంగా భావిస్తున్నానన్నారు.

**సీపీఐ, టీజేఎస్‌తో పాటు ప్రజల మద్దతు**

కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేయడం కాకుండా, పార్టీ నాయకులపై దాడులు చేయడం సుధీర్ రెడ్డికి పరిపాటిగా మధుయాష్కీగౌడ్ ఆరోపించారు. తన కింద నాయకులను ఎదగనీయకుండా చూసే మనస్తత్వం తనది కాదన్నారు. రామ్మోహన్ గౌడ్ సుధీర్ రెడ్డి ఇరువురు తిట్టుకోని తిట్టు లేదన్నారు. వారిద్దరిది బొంత పురుగుల స్నేహం అన్నారు. అనంతరం కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి మల్‌రెడ్డి రామిరెడ్డి మాట్లాడుతూ శాలిని టికెట్ అడ్డుకోవడమే కాకుండా, కోఆప్షన్ మెంబర్‌కాకుండా ఆపాలని విశ్వ ప్రయత్నం చేశారు. అలాంటి సుధీర్ రెడ్డిని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఓడించేందుకు కృషి చేయాలన్నారు.

శాలిని మాట్లాడుతూ 'సుధీర్ రెడ్డి ఎవరిని ఎదగనివ్వడు. చదువుకున్న వ్యక్తి, బీసీ బిడ్డ, అందర్నీ కలుపుకుపోయే మనస్తత్వం ఉన్న మధు యాష్కీగౌడ్ పూర్తి సహకారం అందిస్తానన్నారు. నా ఆత్మగౌరవం కోసం పార్టీలోకి చేరుతున్నాని చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి , శ్రీను, యోగేశ్వర్ రెడ్డి, సీపీఐ శేఖర్ రెడ్డి , జైపాల్ రెడ్డి ,కాజా, సుజాత, షఫీ గార్లతో పాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**1969 తెలంగాణ ఉద్యమకారుల మద్దతు**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్ల అయినప్పటికీ తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యం వహించారని తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారుల సంఘం నాయకులు ఆరోపించారు. గౌరవప్రదమైన పింఛన్ ఉచిత బస్సు పాసు వైద్య సౌకర్యం లాంటి కనీస సదుపాయాలను కల్పించలేదని మండిపడ్డారు. కలవడానికి కూడా అపాయింట్మెంట్ ఇవ్వకుండా పదేళ్లు గడిచిపోయాయి. కేవలం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారుల మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ ప్రజలు నిఖార్సయిన ఉద్యమకారుడు మధుయాష్కి గౌడ్ గారిని గెలిపించాలని కోరారు.

# బిఆర్ఎస్ వైపే...నవ ఓటర్ల ఆసక్తి

- సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీ బలం
- యువతలో జోష్ నింపుతున్న రాజేష్ పటేల్
- ప్రతి రోజు పార్టీలోకి చేరికలు
- ఇంటింటి ప్రచారంలో కార్యకర్తలు బిజీబిజీ



**విశాలభారతి,కొందుర్గు:** బి ఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ,పాలన వృద్ధులు,మధ్య వయస్సు ఓటర్లతో పాటు నవ ఓటర్లు సైతం ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అన్నారు.మండల పరిధిలోని కొందుర్గు, వివిధ గ్రామాల యువ,నవ ఓటర్లు ప్రభుత్వ విధానాలు, అభివృద్ధి ఇతర ప్రభుత్వాలతో సాధ్యం కాదని ప్రస్తుత ప్రభుత్వంతో సాధ్యమని గమనించి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాలన కొనసాగాలని పార్టీలోకి వచ్చిన యువకులను పార్టీ ఆఫీసులో కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రస్తుత ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మనం చూస్తున్న అభివృద్ధి పార్టీకి ప్రధాన బలం అని ప్రతి కార్యకర్తకు అండగా అనుక్షణం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని యువకులకు బరోసా కల్పించి రెట్టింపు జోష్ తో పార్టీకోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, పార్టీ నాయకులు జగదీశ్వర్ రెడ్డి, షుకుర్,రత్నయ్య,మానయ్య,చందు, అంజి,శ్రీను, బుచ్చిలింగం, కార్యకర్తలు,యువకులు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకెళ్తున్న బిజెపి అభ్యర్థి జనవడే సంగప్ప



**నారాయణఖేడ్, విశాల భారతి:** పెద్ద శంకరంపేట కేంద్రంలో ప్రచారంలో బాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి జనవడే సంగప్ప మండలంలోని గొట్టిముక్కల, వుత్తులురు, రమోజిపల్లి, బూరుగుపల్లి, ఇశ్రనాయక్ తండా, కొలపల్లి, రఘువానితండా, బుజ్రంపల్లి, కమాలపుర్, మర్చెట్పల్లి, గ్రామలలో పర్యటించి భారతీయ జనతా పార్టీ అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్, కాంగ్రెస్ వైఫల్యాలను తెలియజేస్తూ భారతీయ జనతా పార్టీ MLA గా తాను గెలిచిన తరువాత నారాయణఖెడ్ నియోజకవర్గంలో నిరుద్యోగుల సమస్యలను తీర్చడానికి పలు కంపనీ లను ఏర్పాటు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల obc అధ్యక్షులు శ్రావణ్, బుగుడల కృష్ణ కుమార్, సురేష్, బాలరాజు, కిషన్, సాయిరాం, సుభాష్, పట్నం మాణిక్యం, తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ వర్సెస్ బిజెపి



- **నలుగురు మాజీ విపిలు ఏకమైనా.. మమ్మేమి చేయలేరు: జేఎంఆర్**

**విశాలభారతి, కంటోన్మెంట్ :** తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఇతర నియోజకవర్గాల్లో ప్రచారంలో దూసుకుపోతుంటే కంటోన్మెంట్ నియోజకవర్గం లో మాత్రం అంతర్గత చర్చలు ఫలించడం లేదా గతంలో మూడు సార్లు మంత్రి చొరవతో అసంతృప్తులు ఓ కొలిక్కి వచ్చేయని అనుకుంటే అదే బాటలో ఉన్నట్లు కనిపిస్తోంది. మంత్రి రాక విలేకరుల సమావేశంలో కనిపించే ఐక్యత ఆ తర్వాత గ్రౌండ్లో కనిపించడం లేదంటూ గుసగుసలు వినిపిస్తున్నాయి.కే జె ఆర్ గార్డెన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో పార్టీ శ్రేణులు మంత్రి కేటీఆర్ బైక్ ర్యాలీ, సీఎం కేసీఆర్ సభకు సంబంధించి వివరాలను పంచుకున్నారు. స్థానికులు ప్రజలు ఓటర్లు స్వచ్ఛందంగా సభకు తరలి రావాలని చెప్పి సూచించారు. అలాగే నియోజకవర్గ ఎన్నికల ఇన్చార్జి టిఆర్ఎస్ సీనియర్ ఎం ఎన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు రోజుల క్రితం సామాజిక మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతున్న వీడియో,ఆడియోలు సభ్య సమాజంలో ఉన్నవారు ఇలావ్యవహరించడాన్ని తప్పుబట్టారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము ధైర్యం లేక పిరికి పందాలాగా,చిల్లర వేషాలు వేస్తున్నారని మండిపడ్డారు తండ్రిని కోల్పోయిన ఓ మహిళ ను సొంత సోదరితో సమానంగా చూడాల్సిన అభ్యర్థి ఈ విధమైన ఆరోపణలు చేయడం సరి కాదంటూ తీయబడ్డారు.

**విలేకరుల ప్రశ్నలకు జేఎంఆర్ సమాధానం**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ప్రత్యర్థులు ఎన్ని ఎత్తుగడలేసిన గెలుపు బిఆర్ఎస్ పార్టీదే అంటూ, నలుగురు బోర్డు మాజీ ఉపాధ్యక్షులు ఒకవైపు ఉండి కుట్రలు కుతంత్రాలు ఎన్ని చేసినా.. మా దరిదాపుల్లోకి వారి మంత్రాలు పనిచేయవని స్పష్టం చేశారు. అలాగే టిఆర్ఎస్ సైనికులు, నేతలు నాయకులు 8 వార్డులలో ఉన్న మాజీలు డివిజన్లో ఉన్న నాయకులు రేపటినుండి ఎన్నికల శంఖారావం మరో స్థాయిలో ఉంతుందని వివరణ ఇచ్చారు. ప్రచారానికి వారం రోజుల సమయం ఉన్న సందర్భంగా ప్రత్యర్థిలపై మాట్లాడే సమయం మా వద్ద లేదంటూ గులాబీ బాస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, దివంగత నేత సాయన్న చేసిన అభివృద్ధి ప్రజల్లోకి తీసుకెళ్తామని ఓటర్లు తమ అమూల్యమైన ఓటును కారుగుర్తు కు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ఓట్లకు విజ్ఞప్తి చేశారు.

**ప్రశ్న ఒకరికి...సమాధానం మరొకరిది...**

ప్రత్యర్థులు ఎన్ని నక్కజిత్తుల వేషాలు వేసిన గెలుపు వారి దరిచేరదని,సభ్య సమాజంలో ఉంటూ మహిళా అభ్యర్థి పై ఆరోపణలు చేయడం సరి కాదంటూ మమ్మల్ని రెచ్చగొడితే మా వద్ద కూడా ఆడియోలు వీడియోలు ఉన్నాయంటూ సందర్భం చూసి అస్త్రాలను బయటపెడతామని ప్రత్యర్థులకు సవాల్ విసిరారు టి ఎన్ శ్రీనివాస్

దమ్ము ధైర్యం ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలని ఇటువంటి ఆరోపణలు ప్రత్యర్థులు పునరావృతం చేస్తే సమాధానం మరోలాగా ఉంటుందని టి ఎన్ హెచ్చరించారు.

**క్రిస్టియన్ మైనారిటీలు టిఆర్ఎస్ వైపే లాస్య**

నియోజకవర్గం లోన క్రిస్టియన్ మైనారిటీ ఓటర్లందరు, టిఆర్ఎస్ వైపే ఉన్నారని చెప్పి ధీమా వ్యక్తం చేశారు లాస్య నందిత. స్థానిక కేసీఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మైనారిటీల సమావేశంలో ఆమె పాల్గొని, వారి సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో సమాధుల తోట, కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు అందుకు కావలసిన స్థలాన్ని కూడా ఇచ్చేందుకు టిఆర్ఎస్ పార్టీ ముందుండి పూర్తి చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంటు నియోజకవర్గ ఇండిపెండెంట్ పాస్టర్స్, ప్రెసిడెంట్ జూలియాస్, అరుణ్ విక్టర్, జనరల్ సెక్రటరీ మనోహర్ పాస్టర్,బిసప్ నెహమ్య, బిసప్ జీవరత్నం పాల్గొన్నారు.



# కాంగ్రెస్ తోనే కెసిఆర్ గద్దెదిగుతాడు

**బండి రమేష్**

**కూకట్ పల్లి, విశాలభారతి:** మూసాపేట్ డివిజన్ అభిబ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన స్థానిక కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి బండి రమేష్,నియోజకవర్గం కోర్డినేటర్ డాక్టర్ సత్యం శ్రీరంగం. మూసపేట్, ఫతే నగర్ డివిజన్ కాలనీ లలో పాదయాత్ర చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీ ల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా BRS స్థానిక నాయకులపై ప్రజలు దుమ్మెత్తి పోశారు పెన్షన్ ఇవ్వడం లేదని ఇండ్లు ఇవ్వలేదు ఏ పథకం కూడా మాకు అందట్లేదు మా ఓట్ల తో గెలిచి గద్దెకి కూర్చోని మమ్ములను మా బాధలను వినే నాధుడు లేడని బండి రమేష్ కు వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ BRS నాయకులారా ఈ ప్రజలను మోసం చేసి ఎన్ని రోజులు గద్దెమీద కూర్చుంటారు ప్రజలను మరిచిపోయి ఖాళీ భూముల వేటలో ఉండి కబ్జాలు లకు ప్రణాళిక వేసుకుంటున్నారా ఇంకా మీ ఆటలు సాగవ్ మీకు నూకల చెల్లాయి అంటూ అని మీకు నేను ఉన్నాను మీకు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలు ఆర్టీసీ బస్సు లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చు అని అన్నారు నేను మీకు మరో పిజెఆర్ అను అవుతాను అని అన్నారు నా రాజకీయ ఆలోచన ప్రస్తావన పిజెఆర్ తోనే మొదలయిందని అని అన్నారు ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుట్ రమేష్, నర్సింహా మహిళా అధ్యక్షులు భారతమ్మ, రమాదేవి కనకయ్య శ్రీనివాస్, చారీ తదితరులు పాల్గొన్నారు.



# కంటోన్మెంట్ కాంగ్రెస్‌కు జై కొట్టిన ఉద్యమకారులు

- **బడుగు బలహీన వర్గాలకు స్వరాష్ట్ర ఫలాలు అందలే**
- **కంటోన్మెంట్ అభ్యర్థి డాక్టర్ వెన్నెల గద్దర్**



**కంటోన్మెంట్,విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ వెన్నెల గద్దర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటిస్తూ వారి గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్న తర్వాత కూడా సామాన్య ప్రజలకు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం దక్కలేదని, ఫలాలు అందలేదని ఉద్యమకారులు ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్రంలో నిరసనలను అణచివేస్తున్న సీఎం కేసీఆర్ నియంతృత్వంగా వ్యవహరిస్తూ నియంతగా మారారని దుమ్మెత్తారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలు ప్రజల మన్ననలను చూరగొంటున్నాయని తెలిపారు.

సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎంతోమంది ఉద్యమకారులు తెలంగాణ రాష్ట్రానికై పాటుపడ్డారని, మిలియన్ మార్చ్, సాగరహారం, సకలజనుల సమ్మె వంటి ఉద్యమ ఘట్టాలలో కంటోన్మెంట్ ఉద్యమకారుల పాత్ర చాలా గొప్పనైనదని రామగిరి ప్రకాష్ తెలియజేశారు.తొలి మలిదశ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొల్లపల్లి నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులను గుర్తిస్తాం, అని రాహుల్ గాంధీ హామీతో సహా ప్రతి ఉద్యమకారుడికి 250 గజాల నివాస స్థలాన్ని ఇస్తామని ప్రకటించడం, ఉద్యమకారుల గౌరవాన్ని ఇనుమడింపజేసిందని అన్నారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉండాలని, అందరికీ హెల్త్ కార్డులు ఇవ్వాలని, నెలకు 25 వేల రూపాయల గౌరవ బృతిని కల్పించాలని, ప్రభుత్వం నుంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ దుర్గం భాస్కర్, ఆర్టీసీ జేఏసీ నుంచి ప్రభాకర్, రైల్వే జేఏసీ సత్యనారాయణ, తదితర ఉద్యమకారులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన నాయకులు

**చిట్యాల,విశాలభారతి:** నగరికల్ నియోజకవర్గంలో జరుగుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభ కార్యక్రమానికి చిట్యాల మండల బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య,తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బెల్లి సత్తయ్య,పాటి మాధవరెడ్డి, ఎండీ జమీరుద్దీన్, గుండెబోయిన సైదులు,జగిని బిక్షం రెడ్డి,పొన్నం లక్ష్మయ్య, జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి,గోధుమ గడ్డ జలంధర్ రెడ్డి, రంగా వెంకన్న,జిట్టా శేఖర్,ఎండీ ముస్తఫా తదితరులు తరలి వెళ్లారు.